WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

7-2-2025





## ఓటు హక్కు - ప్రజాస్వామిక హక్కు

- జీవి వెన్నెల చైర్పర్సన్
- తెలంగాణ సాంస్కృతిక సారధి

06

ఓటు హక్కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన ఆయు ధం. ఓటుతో నీ విలువ పెంచుకోవచ్చును. పైసలకు, కులానికి, మత్తుకు, ఓటును బలి చేయవద్దని చైర్మన్ తెలంగాణ సాంస్కృతిక సారధి జీవి వెన్నెల అన్నారు.

### యాదవుల ఐక్యంగా ఉంటేనే

# సమస్యలు పరిష్కారం

పాలేరు నియోజకవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



08

## ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు

ఖమ్మం, ఫిబ్రవరి 6, మహా: ఖమ్మం జిల్లా ఉపాధ్యాయ సంఘం అత్యవసర సమావేశం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుమ్మడి మల్లయ్య, కొండా వినోద్ బాబు మాట్లాడుతూ, ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయుల నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డికి సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.



03

- స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యూహాత్మక రాజకీయాలు
- గ్రామాల్లో నాయకుల మంతనాలు, హామీల వర్షం
- ఏకగ్రీవానికి ప్రభుత్వ ప్రోత్సాహం, నిధుల హామీ
- ముఖ్యమంత్రి ఆదేశాలతో నేతల సమీకరణాలు




02



## బిఆర్ఎస్‌కి బిగ్ షాక్

మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

07

# ఏకగ్రీవాలపై నేతల దృష్టి

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయ నేతలు ఏకగ్రీవాలపై దృష్టి కేంద్రీకరించారు. ఎన్నికల ఖర్చు తగ్గించడంతో పాటు అభివృద్ధి నిధులు సులభంగా రాబట్టేందుకు ఏకగ్రీవ ప్రక్రియను మద్దతు ఇస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఓటర్లను సమర్థ వంతంగా ఒప్పించేందుకు మంత్రిత్వ చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఏకగ్రీవాన్ని సులభతరం చేయాలంటే స్థానిక నాయకులతో ఒప్పందాలు, రాజీపద్ధతులు అమలు చేయాల్సి వస్తోంది. మరోవైపు, ప్రజలు ఈ విధానంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఏకగ్రీవ ప్రక్రియ గ్రామాల్లో విజయవం తమవుతుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.





# ఏకగ్రీవాలపై నేతల దృష్టి

**ఖమ్మం, ఫిబ్రవరి 6, మహా:** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయ నేతలు ఏకగ్రీవాల పై దృష్టి కేంద్రీకరించారు. ఎన్నికల ఖర్చు తగ్గించడంతో పాటు అభివృద్ధి నిధులు సులభంగా రాబట్టేందుకు ఏకగ్రీవ ప్రక్రియను మద్దతు ఇస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఓటర్లను సమర్థవంతంగా ఒప్పించేందుకు మంత్రిత్వ చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఏకగ్రీవాన్ని సులభతరం చేయాలంటే స్థానిక నాయకులతో ఒప్పందాలు, రాజీపద్ధతులు అమలు చేయాల్సి వస్తోంది. మరోవైపు, ప్రజలు ఈ విధానంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఏకగ్రీవ ప్రక్రియ గ్రామాల్లో విజయవంతమవుతుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

## ఏకగ్రీవాలకే అధిక ప్రాధాన్యం

స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఏకగ్రీవాలకు మక్కువ చూపుతున్న రాజకీయ నాయకులు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీ పదవులను పోటీ లేకుండా ఎన్నుకోవాలనే దిశగా ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లోని కీలక వ్యక్తులతో సమాలోచనలు జరిపి, ఎన్నికల సమరంలోకి దిగకుండా చేయాలని ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి.

## ఏకగ్రీవానికి ప్రాధాన్యం ఎందుకు?

ఎన్నికల నిర్వహణ కోసం అధిక ఖర్చు అవసరం. అభ్యర్థుల మధ్య పోటీ తారాస్థాయికి చేరితే ఖర్చు మరింత పెరుగుతుంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో అభివృద్ధి నిధులు రాకుండా పోతాయని నాయకులు ప్రజలకు వివరిస్తున్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకుంటే ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు వచ్చే అవకాశముందని ప్రచారం చేస్తున్నారు.

## సర్కారు దిశానిర్దేశం

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన సమావేశాల్లో ఈ అంశంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగితే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని, మౌలిక వసతుల కల్పనకు నిధులు సులభంగా మంజూరు చేయగలమని నేతలకు తెలియజేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఈ అంశంపై దృష్టిపెట్టి తమ నియోజకవర్గాల్లో కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.

## ప్రజాభిప్రాయమే కీలకం

ఏకగ్రీవాల ప్రయోజనాలను వివరించే ప్రయత్నాలు చేసినప్పటికీ, గ్రామస్థాయి ప్రజలు దీనిపై మిశ్రమ స్పందన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఏకగ్రీవానికి మద్దతు తెలుపుతుండగా, మరికొన్ని చోట్ల పోటీ తప్పదని అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధికి నిధులు రావాలంటే పోటీ లేకుండా ఉండాలని నాయకులు చెప్పినప్పటికీ, ప్రజాస్వామ్యంలో పోటీ అవసరమనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది.

## అనుసరించబోయే మార్గం

మరో వారం రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్న నేపథ్యంలో నేతలు మరింత వేగంగా అడుగులు వేస్తున్నారు. గ్రామాల్లో రాజకీయ సమీకరణాలను అంచనా వేసి, ఏకగ్రీవం సాధించే మార్గాల్లో ప్రయత్నాలు మరింత ముమ్మరంగా సాగించనున్నారు. చివరకు ఎంతమేరకు ఏకగ్రీవాలు జరిగే అవకాశం ఉందో వేచి చూడాల్సిన అవసరం ఉంది.

## చోటుచేసుకున్న ఘటనలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా ఏకగ్రీవాల చర్చ జోరుగా సాగుతోంది. కొన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవి తమ వ్యక్తికే దక్కాలన్న ఉద్దేశంతో స్థానిక నేతలు ఓటర్లను ఒప్పించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అడ్డుపెట్టుకుని ప్రజలకు సానుకూలంగా వివరించేందుకు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## స్థానిక నేతల వ్యూహం

ప్రధానంగా గ్రామ పెద్దలతో పాటు స్థానిక రాజకీయంగా ప్రభావశీలమైన వ్యక్తులతో చర్చలు సాగుతున్నాయి. సర్పంచ్ పదవి ఒకరికి కట్టబెడితే ఉపసర్పంచ్ పదవి మరొకరికి ఇస్తామనే హామీలు ఇవ్వడం ద్వారా సామరస్య వాతావరణం కల్పిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అధికార పార్టీ నేతలు మాత్రమే కాకుండా ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా సమన్వయం చేసుకుంటూ వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం,మహా:** నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ ను గురువారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్ లో బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గది, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ లను, గోడౌన్ వద్ద బందోబస్తును పరిశీలించారు. భద్రతా సిబ్బందితో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు ఉన్నారు.

## నర్సిరెడ్డి విజయానికి కృషి చేయాలి



**ఖమ్మం,మహా:** ఖమ్మం జిల్లా ఉపాధ్యాయ సంఘం అత్యవసర సమావేశం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుమ్మడి మల్లయ్య, కొండా వినోద్ బాబు మాట్లాడుతూ, ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయుల నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డికి సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం నిజాయితీ నిక్కచ్చిగా కృషి చేస్తున్న నర్సిరెడ్డి విజయం సాధించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతంలో ఉపాధ్యాయుల హక్కుల కోసం ఉద్యమాల్లో నర్సిరెడ్డి సహకారం విశేషమని గుర్తు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు కృష్ణారావు, రాష్ట్ర కౌన్సిలర్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు పొలూరి మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి కొల్లూరు బాస్కర్, నాయకులు తిరుపతిరావు, శ్రీనివాసరావు, శ్రీధర్ కుమార్, బండి ఈశ్వర్, కళాశాల సీనియర్ ఉపన్యాసకుడు మురళీధర్ రావు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఇంటెలిజెన్స్ అధికారి



**ఖమ్మం, మహా:** ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి (ఉమ్మడి ఖమ్మం జిల్లా) రామోజీ రమేష్ గురువారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా శాంతి భద్రతలు, ఇంటెలిజెన్స్ సమాచార వినిమయం, ప్రస్తుత పరిస్థితులపై పరస్పర చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశానికి ఇంటెలిజెన్స్ డీఎస్పీ వెంకన్న బాబు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, ప్రసాదరావు, ఏఎస్సై శ్రీనివాసరావు హాజరయ్యారు. ప్రస్తుత భద్రతా వ్యవస్థ, శాంతిస్థాపనకు తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్తులో అవసరమైన సంస్కరణలపై సమగ్ర చర్చ జరిగినట్లు తెలుస్తోంది. జిల్లా అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణ కోసం సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా అధికారులు అభిప్రాయపడ్డారు.

## కాలువల్లో చెత్త వేసిన వారికి జరిమానా

**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 6, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యాన్ని కాపాడే చర్యలు కొనసాగుతున్నాయి. వైరా రోడ్డులో ఓ ఇంటి యజమాని నిర్మాణ సామగ్రిని కాలువలో వేయడంతో నీటి ప్రవాహం నిలిచిపోయింది. దీన్ని గుర్తించిన మున్సిపల్ అధికారులు, అసిస్టెంట్ కమిషనర్ మార్గదర్శకంలో ఇంటి యజమానికి రూ.2000 జరిమానా విధించారు. అదే విధంగా, 45వ డివిజన్ స్టేషన్ రోడ్డులో న్యూ బిల్డింగ్ నిర్మాణ సామగ్రి కాలువలో పడేయడంతో మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుని రూ.2000 జరిమానా విధించారు. నగరంలో శుభ్రతను కాపాడేందుకు ఎవరి ప్రాంగణంలోనైనా ఇలాంటి పరిస్థితులు ఉంటే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ప్రజలు సహకరించి, మురికివేగాన్ని నిరోధించాలని సూచించారు.

# తుంబూరులో బయటపడ్డ పురాతన ఖడ్గం

**సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 6, మహా:** సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామం చారిత్రక ప్రాముఖ్యతను మరోసారి చాటుకుంది. గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయం సమీపంలో ఓ రైతు తన పొలాన్ని దున్నుతుండగా కాకతీయుల కాలానికి చెందిన పురాతన ఖడ్గం బయటపడింది. ఊహించని ఈ ఘటనను చూసి గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. పూర్తిగా శిథిలమైన ఈ ఖడ్గాన్ని ఆలయంలో భద్రపరిచారు.



### చారిత్రక ప్రాముఖ్యత పెంచిన తుంబూరు

ఇదే ప్రాంతంలో పదిహేనేళ్ల క్రితం వీరభద్ర స్వామి వారి పంచలోహ విగ్రహం బయటపడిందని స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు. ఇప్పుడు ఖడ్గం లభించడంతో గ్రామస్తుల్లో ఆసక్తి పెరిగింది. కాకతీయుల కాలం నాటి పురావస్తువులు వరుసగా వెలుగు చూస్తుండటంతో ఈ ప్రాంతానికి ఎంతో చారిత్రక ప్రాముఖ్యత ఉందని భావిస్తున్నారు.

### గ్రామస్థుల్లో ఆసక్తి.. అద్భుతమైన చర్చలు

**ఒకప్పుడు కాకతీయుల ఆధిపత్యం విస్తరించిన ప్రాంతంగా ఈ భూభాగం ఉన్నట్లు చరిత్ర చెబుతోంది. ఇప్పుడు బయటపడిన ఖడ్గంతో పాటు ఇక్కడ మరిన్ని పురాతన వస్తువులు దొరికే అవకాశం ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఆలయ పరిసరాల్లో పురావస్తు పరిశోధనలు జరిగితే మరిన్ని ఆసక్తికరమైన చారిత్రక ఆనవాళ్లు వెలుగుచూసే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలు దీనిపై సమగ్ర పరిశోధన చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.**

## ఉత్తమ గార్డెనింగ్ అవార్డు అందుకున్న ఖమ్మం కలెక్టరేట్

**ఖమ్మం, ఫిబ్రవరి 6, మహా:** రాష్ట్ర ఉద్యాన శాఖ నిర్వహించిన గార్డెనింగ్ ఫెస్టివల్ లో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఉత్తమ గార్డెనింగ్ అవార్డు దక్కించుకుంది. ఈ నెల 4న జరిగిన పోటీలో కళాత్మకంగా రూపుదిద్దుకున్న హరితవాతావరణం, పర్యావరణ పరిరక్షణ చర్యలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి. మధుసూదన్ కు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి రక్షణ, పర్యావరణ హిత ఉద్యాన విధానాలను ముందుకు తీసుకెళ్లేందుకు శ్రమించిన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ డీడీ ముత్యాలరావు, ఉద్యాన సాంకేతిక అధికారిణి వి. అనితశ్రీ, ఉద్యాన అధికారిణి సి. అపర్ణ, సిబ్బంది హసీనా తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం కలెక్టరేట్ హరిత ప్రాంగణం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందడం గర్వించదగిన విషయమని అధికారులు అభిప్రాయపడ్డారు.



## యార్లగడ్డ వరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వాసిరెడ్డి రామనాధం



**బోనకల్,ఫిబ్రవరి6,మహా:** మండల కేంద్రంలో ఇటీవల జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన యార్లగడ్డ వర్మమ్మ కుటుంబసభ్యులను గురువారం తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్,రాష్ట్రఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సంతాప సానుభూతి తెలిపారు.రామనాధం వెంట మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ,జిల్లా నాయకులు నందమూరి సత్యనారాయణ,మండల నాయకులు మరీదు భరకయ్య బండి రామరావు, మందేపూడి గొర్కేతదితరులు పాల్గొన్నారు.

# సాగు ప్రోత్సాహకానికి కేంద్రం చేపడుతున్న చర్యలేంటి?

**అగ్రిసూర్ నిధుల ద్వారా కొత్త స్టార్టప్‌ల మద్దతు లక్ష్యాలేంటి..?**

**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**



**ఖమ్మం, ఫిబ్రవరి 6, మహా:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలు అత్యధికంగా ఉన్నాయని.. ఇక్కడ సుస్థిర వ్యవసాయ ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోంది..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. అగ్రిసూర్ నిధుల ద్వారా అగ్రి స్టార్టప్ లు, గ్రామీణ సంస్థల మద్దతుకు ఎలాంటి లక్ష్యాలు పెట్టుకున్నారని అడిగారు. దీనికి కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. అగ్రిసూర్ ఫండ్ ద్వారా కచ్చితంగా సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ అగ్రి ఫ్యూర్ వంటి సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, పశు పోషణ, మత్స్య పరిశ్రమ, వ్యవసాయ యాంత్రీకరణ కు అగ్రి స్టార్టప్ లు ఎంతో సహకరిస్తున్నాయని కేంద్ర మంత్రి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో.. సాగు ఆధారిత ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తున్నట్లు చెప్పారు. సహకార, రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా వ్యవసాయంలో అధునాతన పద్ధతులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. వ్యవసాయ స్టార్టప్ లకు సంబంధించి.. దేశవ్యాప్తంగా ఒకే విధానం అవలంబిస్తున్నామని ఈ సందర్భంగా.. కేంద్రమంత్రి వివరించారు.

## పాత పద్ధతిలోనే కార్మికులకు జీతాలు చెల్లించాలి

**లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 6, మహా:** గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు పాత పద్ధతిలోని జీతాలు చెల్లించాలని లక్ష్మీదేవిపల్లి మండల బిజెపి అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం ప్రధాన సెంటర్లో సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కార్మికుల సమ్మె శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. సమస్యల పరిష్కారంతో పాటు జీతాలు చెల్లింపు విషయంలో గత కొద్దిరోజులుగా కార్మికుల సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గతంలో జీతాలు చెల్లించిన విధానాన్ని ఇప్పుడున్న ప్రభుత్వం అమలు చేయకుండా తక్కువ వేతనాలు ఇస్తుందని తెలిపారు. వేతనాలు తక్కువ ఇవ్వడం వల్ల కుటుంబ జీవనం అగమ్య గోచారంగా మారిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కార్ జీతాలలో కోతలు విధించడం సరైన కాదన్నారు. కార్మికుల శ్రమకు తగ్గట్టుగా వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీకి అధికారుల ఏర్పాటు



**బోనకల్,ఫిబ్రవరి 6, మహా:** నులి పురుగులు నివారణ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో రురావత్ రమాదేవి అధ్యక్షతన గురువారం మండల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు సహకరించాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమం మండల వ్యాప్తంగా ఫిబ్రవరి 10వ తేదీన ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. 1-19సం వయస్సు ఉన్న పిల్లలకు అల్బెండజోల్ మాత్రను వేయటం జరుగుతుందని అన్ని గవర్నమెంట్,ప్రైవేట్ స్కూల్స్, అంగన్వాడి సెంటర్ లు,జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత వేసుకోవాలని పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ స్రవంతి తెలిపారు. పిల్లల్లో ఉండే నులిపురుగుల నిర్మూలన చేయడం ద్వారా రక్తహీనత నుండి కాపాడవచ్చని అన్నారు. అదే రోజు స్కూలుకు హాజరు కాని పక్షంలో ఫిబ్రవరి 17 “మాప్ అప్ డే”న మాత్రలను వేయటం జరుగుతుందని వైద్యాధికారి స్రవంతి తెలిపారు. మండల వ్యాప్తంగా పిల్లలు - 6975,గవర్నమెంట్ స్కూల్స్ - 46, ప్రైవేటు స్కూల్స్ - 6,అంగన్వాడి సెంటర్ - 57 లో గల వారందరికీ అందజేయనున్నట్లు తెలిపారు.

## పనిచేయని మీ సేవా యాప్



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 6, మహా:** అట్టహాసంగా ప్రారంభించిన మీ సేవా యాప్ సరిగా పని చేయక పెన్షనర్లు ఆందోళన చెందుతున్నారని, సత్వరమే యాప్ సక్రమంగా పనిచేసేలా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్. జి. పి. ఏ. టి.)ఖమ్మం జిల్లా యూనిట్ అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఖజానా శాఖలో సాంకేతికత ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఆతర్వాత దాని పనితీరు సమీక్షించిన పాపాన పోలేదని, ఈ కారణంగా వందలాది పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్ గురించి ఆందోళన చెందుతున్నారని, ఈవిషయమై ఖజానా శాఖ ఉపసంచాలకులుఎస్. వి. ఎస్. నరసింహం కు ప్రాతినిధ్యం చేసామని పుల్లయ్య, రవికుమార్ తెలిపారు.

## ఖమ్మం రైల్వే ప్రయాణికులకు ముఖ్య గమనిక



**ఖమ్మం సిటి, మహా:** కాజీపేట్ నుంచి ఖమ్మం వరకు మూడో లైన్ పనుల (ఎన్.ఐ. వర్క్) కారణంగా పలు రైళ్లు రద్దు చేయబడినట్లు రైల్వే శాఖ వెల్లడించింది. కొన్ని రైళ్లను నిర్దిష్ట తేదీలలో రద్దు చేయగా, మరికొన్నింటిని మార్గమార్పు చేశారు.

**రద్దు చేయబడిన రైళ్లు..**

67767, 67768 పాసింజర్ – ఫిబ్రవరి 10 నుండి 20 వరకు
67215, 67216 బద్రాచలం పాసింజర్ –ఫిబ్రవరి 10 నుండి 20 వరకు
17201, 17202 గోల్కొండ ఎక్స్‌ప్రెస్ – ఫిబ్రవరి 10 నుండి 20 వరకు
12713, 12714 శాతవాహన ఎక్స్‌ప్రెస్ – ఫిబ్రవరి 11, 14, 16, 18, 19, 20
12705, 12706 ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ – ఫిబ్రవరి 10, 11, 15, 18, 19, 20

**మార్గమార్పు..**

11020, 11019 కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఫిబ్రవరి 17, 18, 19 తేదీల్లో గుంటూరు మార్గంగా మళ్లించబడింది. ప్రయాణికులు ముందుగా తమ ప్రయాణాన్ని సక్రమంగా యోచించి, తగిన ఏర్పాట్లు చేసుకోవాలని రైల్వే శాఖ విజ్ఞప్తి చేసింది.

## భవన నిర్మాణ సామాగ్రితో ఇబ్బందులు కల్గించొద్దు



**ఖమ్మం, మహా:** భవన నిర్మాణ సామాగ్రిని రహదారులపై ఉంచి, ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం తెలిపారు. వైరా రోడ్ లో భవన నిర్మాణాలు జరిగే చోట, రోడ్లపై ఇసుక తదితర నిర్మాణ వస్తువులు వేయడాన్ని గమనించిన కలెక్టర్ స్పందించి హెచ్చరిక చేశారు. భవన నిర్మాణ వస్తువులు, భవన వ్యర్థాలు రోడ్లపై వేయడంతో ప్రజలకు అసౌకర్యంతో పాటు, ప్రమాదాలకు ఆస్కారం ఉందని కలెక్టర్ అన్నారు. వీటిపై మునిసిపల్ అధికారులు జరిమానా విధించడంతో పాటు, చట్టరిత్యా చర్యలు చేపడతారని కలెక్టర్ పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం..



**కూసుమంచి, ఫిబ్రవరి 6, మహా:** ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాలతో కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు,ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అని చెప్పి నెరవేర్చకుండా దేశం లో నిరుద్యోగ రేటు పెరగడానికి కారణమైన బీజేపీ ప్రభుత్వం పైన నిరసన వ్యక్తం చేస్తు దిష్టి బొమ్మ దగ్ధం చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ హాజరయ్యారు.

మహా పత్రిక
ANN తెలుగు

# సంపూర్ణ ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్‌సిడి క్లినిక్‌ను ప్రారంభించిన కలెక్టర్ ముజమ్మిల్



**ఖమ్మం, మహా:** సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్.సి.డి. విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు, వృద్ధాప్య సేవలు, మానసిక సమస్యలు, కిడ్నీ, కాలేయ సమస్యలు, నోటి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎన్.సి.డి. క్లినిక్ ద్వారా గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్), రొమ్ము, నోటి క్యాన్సర్, మధుమేహం, పక్షవాతం, గుండెపోటుకు ఎటువంటి చికిత్స తీసుకోవాలి, వ్యాధి గుర్తింపు వంటి అంశాలపై దృష్టి సారించి పని చేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ వార్డు, ఫిజియోథెరపీ, మందులు అందించే గది, క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డు, గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడ ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు పోషకాలతో కూడిన ఆహారం ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ ఆసుపత్రి మొత్తం తిరిగి భవనాలను పరిశీలించారు. కావాలసిన వసతి ఏర్పాట్లపై పార్కింగ్, టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. హాస్పిటల్ వద్ద ప్రధాన గెట్ ప్రక్కన పార్కింగ్ స్థలం, సఖి కేంద్రం ప్రక్కన విశాలమైన పార్కింగ్ తో ఇన్, అవుట్ గేట్లతో నిర్మాణాలకు అధికారులకు కలెక్టర్ మ్యాపింగ్ చూపెట్టారు. అనంతరం హస్పిటల్ ప్రాగంణంలో సఖి కేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. కోర్టు కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ రాంబాబు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో తిరుగులేని శక్తిగా నిలవాలి



**నేలకొండపల్లి, మహా:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ తిరు గులేని శక్తి గా నిలపాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మం డలంలోని చెరువు మాధారం లో గురువారం పార్టీ ముఖ్యకా ర్యకర్తల సమావేశం ను నిర్వహించారు. ఆయన మాట్లాడారు...ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ల ఎన్నికలలో పార్టీ సత్తా చాటాలని అన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలమైన విషయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

## దివ్యాంగుడుకు కుత్రిమ కాలు అందజేత



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 6 మహా :** మండలం లోని నాచేపల్లి లో చిలకల కృష్ణ అనే దివ్యాంగుడు కు అమ్మ చారిటబుల్ ట్రస్టు మరియు చేతన ఫౌండేషన్ వారి సహాకారంతో కుత్రిమ కాలును అందించారు. శు క్రవారం బాధితుడు నివాసం కు వెళ్లి...పరామర్శించారు. ట్రస్టు సభ్యులు స్వయంగా దివ్యాంగుడు కు కుత్రిక కాలును ఏర్పాటు చేసి నడిపించారు. ఈ సందర్భంగా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న అమ్మ చారిటబుల్ ట్రస్టు సభ్యులను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 40 రోజుల కే ఈనిన వరి పొలం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 6 మహా:** మండలం లోని పైనంపల్లి లో 40 రోజులకే పొట్ట దశ కు వరి పొలం వచ్చింది. గ్రామానికి చెందిన మారగాని వెంకన్న అనే రైతు కు చెందిన 2.10 ఎకరాలు వరి పంట పూర్తిగా ఈనింది. గురువారం పొట్టదశ కు వచ్చిన వరి పొలం ను వ్యవసాయ విస్తీరణాధికారి దుర్గాభవాని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు దాదాపు రూ.50 వేల వరకు పెట్టుబడులు పెట్టానని... కానీ పొట్ట దశ కు రావటంతో పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని వాపోయారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ విషయం ను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఏఈవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు మారగాని వీరబాబు, కొండ్రు క్రాంతి, కారంగుల వీరబాబు, ఉసిరికాయల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు కలెక్టర్ అభినందనలు



**ఖమ్మం, మహా:** క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్ ను, కలెక్టరేట్ లో సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలలో విజేతలైన వివిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలో విజయం సాధించడం, ఖేలో ఇండియా స్థాయిలో అండర్ 13,15,17 గ్రూప్ లలో రన్నర్స్ గా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించేలా తీర్చిదిద్దిన టీమ్ కోచ్ మాధురికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు



**రఘునాథ పాలెం,మహా:** ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వివిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి, పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా గ్రౌండ్ లెవెలింగ్ చేయడం, ఎర్ర మట్టి వేయడం, ఎటువంటి రాళ్ళు లేకుండా గ్రౌండ్ ను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రౌండ్ లో ఉన్న పెద్ద చెట్లను తొలగించవద్దని, అక్కడ కూర్చోని గేమ్ చూసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి నీరు గ్రౌండ్ లోకి రాకుండా డ్రెయిన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక అందించాలని అన్నారు. పాత భవనాల డిమాలిషన్ కు సైతం ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గ్రౌండ్ కు కాంపౌండ్ వాల్ ఉందని అధికారులు తెలిపారు. గ్రౌండ్ లో ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా అవసరమైన నెట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రౌండ్ లెవెలింగ్ చేసి, అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కోచ్ ఆదర్శ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**కామేపల్లి ఫిబ్రవరి 6 (మహా):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కొత్త లింగాల క్రాస్ రోడ్ లో గురువారం మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి విగ్రహం సెంటర్లో మండల ఎస్సీ సెల్, బీసీ సెల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు మండల కాంగ్రెస్ కమిటీ ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే సామాజిక ఆర్థిక కులగణన ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహించి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి తీర్మానించినందుకు సంతోషంగా ఉందన్నారు, ఎన్నో సంవత్సరం నుండి ఎస్సీ వర్గీకరణ బిల్లు చేయకుండా బిజెపి, బి ఆర్ఎస్ దొంగ డ్రామాలకు తెర తీస్తూ, ఎంతో సాహసోపేతంగా అసెంబ్లీలో, ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు ప్రజా పాలన యంతో ముందుకు సాగుతుందని తెలిపారు బీసీ సోదరులు, ఎస్సీ సోదరులు అందరూ ఎంతో ఆనందదాయకంగా ప్రజలు ఉన్నారని గుర్తు చేశారు రాష్ట్ర మంత్రివర్గానికి మండల ప్రజానీకం తరఫున వారికి ధన్యవాదములు తెలిపారు ఆరు పథకాల అమలులో మెల్లమెల్లగా ముందుకు సాగుతూ ప్రభుత్వం ప్రజాభివృద్ధి ముందు తీసుకెళ్తుందని అన్నారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు, బాణాసంచ కాల్చి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజలనరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు మండల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షు లు రె డబోతు గోపిరెడ్డి మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాయ భారపుకవిరాజు, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్ల వేణు మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,సొసైటీ చైర్మన్ ధనియాకులహనుమంతరావు ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు భావుసింగ్, మండల ధరావత్ అనురాధ, మాలోత్ ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, బొడ్డు లక్ష్మీనారాయణ అన్ని గ్రామాల గ్రామ నాయకులు, , కార్యకర్తలు పాల్గొన్నారు

## మోటర్ సైకిల్ పై నుంచి పడి వ్యక్తి మృతి

**కారేపల్లి, ఫిబ్రవరి 6 మహా:** మోటర్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తి రోడ్డుపై పడి మృతి చెందిన ఘటన కారేపల్లి మండల పరిధిలోని పేరుపల్లి-జమాలపల్లి గ్రామాల మధ్య రహదారిపై చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లందు మండలం చల్లసముద్రం గ్రామపంచాయతీ వేములవాడకు చెందిన కల్తి విజయ్ బుధవారం రాత్రి కారేపల్లి మండలం జమాలపల్లికి వైపు మోటర్ సైకిల్ వస్తున్నాడు. మూలమలుపు వద్ద మోటర్ సైకిల్ అదుపు తప్పి రోడ్డు పడిపోయాడు. ఈప్రమాదంలో విజయ్‌కు తలకు బలమైన గాయమై అక్కడి అక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంఘటన స్థలాన్ని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం చేరుకోని మృతదేహాన్ని ఇల్లందు ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజారాం తెలిపారు.



## కాంగ్రెస్ కార్యకర్త బానోత్ ఘురు మృతి

### నివాళ్లు ఆర్పించిన నాయకులు



**కారేపల్లి, ఫిబ్రవరి 6, మహా:** కాంగ్రెస్ కార్యకర్త కారేపల్లి మండలం ఫైల్‌తండాకు చెందిన బానోత్ ఘురు(42) గురువారం మృతి చెందారు. కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఘురు పరిస్థితి విషమించి మృతి చెండాదు. ఘురు మృతదేహాన్ని టీపీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల సందర్శించి మృతదేహంపై కాంగ్రెస్ పతాకాన్ని ఉంచి నివాళ్లు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ సక్రాంనాయక్, తారాచంద్, సూర్య, రవి, దేవు, శంకర్, మంగ్య, రాములు, బాల, శిలివేరు ఆదినారాయణ, గమిడి నరసింహారావు, వీసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఏఆర్ ఎస్ఐ ఆత్మహత్య



**పినపాక, మహా:** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బయ్యారం ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై నర్సయ్య ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన విషాదం నింపింది. ములుగు జిల్లా గోవిం దరావుపేట మండలం పస్రాలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం ప్రకారం నర్సయ్య భార్య సునీత ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నది. భార్యాభర్తల మధ్య జరుగుతున్న విభేదాల కారణంగా ఈ సంఘటన చోటు చేసుకుందని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. నర్సయ్య మరణానికి సునీతనే కారణమని ఆరోపిస్తూ ఆమెపై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

## ప్రాసిక్యూటర్లకు, కానిస్టేబుళ్లకు సన్మానం



**ఖమ్మం, ఫిబ్రవరి 6, మహా:** కీలకమైన రెండు వేర్వేరు హత్య కేసులోని నిందుతులు చేసిన నేరం నుండి తప్పించు కో కుండా ప్రాసిక్యూషన్ తరపున వాదించి నిందుతులకు శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఏ.శంకర్ (జిల్లా కోర్టు) బి.కృష్ణమోహన్ (ఎస్సీ ఎస్టీ కోర్టు) ముదిగొండ, తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ కానిస్టేబుళు అదనారయణ, భద్రాజీ, హెూంగార్డు యూసుఫ్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించారు. బార్య హత్య కేసులో ముదిగొండ మండలం బాకాపురం తండాకు చెందిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ తేజావత్ ఉపేందర్ నాయక్, అతడి తల్లి పద్మకు జీవిత ఖైదు విధిస్తూ ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. రాజగోపాల్ బుధవారం తీర్పు వెల్లడించారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాలో భూమి గొడవలు, పాత కక్షల నేపథ్యంలో మద్యంలో విషం కలిపి ముగ్గురిని హత్యచేసిన కేసులో తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాకు చెందిన బోడ చిన్నాకు జీవితఖైదు విధిస్తూ ఖమ్మం మూడో అదనపు సెషన్స్ కోర్టు జడ్జి డి.రాంప్రసాదరావు మంగళవారం తీర్పు చెప్పారు.

## పారిశుధ్యంపై కఠిన చర్యలు



**ఖమ్మం కార్పొరేషన్ , ఫిబ్రవరి 6 , మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిలాష్ అదస్య ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో పర్యావరణ పరిరక్షణ చర్యలు వేగవంతం చేశారు. బిల్లింగ్ మెటీరియల్, ఇసుక, కన్‌స్ట్రక్షన్ మెటీరి యల్‌ను రహదారులపై, కాలువల్లో వదిలిన భవన యజమానులకు కఠిన చర్యలు చేపట్టారు. వివిధ ప్రాంతాల్లో ఏడు భవన యజమానులకు రూ. 15,000 చొప్పున జరిమానా విధించారు. బల్లెపల్లి విజయనగర్ కాలనీలో సెప్టిక్ ట్యాంక్ నీరు ఓవర్‌ఫ్లో అయి బయటికి కారడంతో సంబంధిత ఇంటి యజమానిపై రూ. 10,000 జరిమానా విధించారు.

## ఓటు హక్కు - ప్రజాస్వామిక హక్కు



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 6, మహా:** ఓటు హక్కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన ఆయుధం. ఓటుతో నీ విలువ పెంచుకోవచ్చును. పైసలకు, కులానికి, మత్తుకు, ఓటును బలి చేయవద్దని చైర్మన్ తెలంగాణ సాంస్కృతిక సారథి జీవి వెన్నెల అన్నారు. గురువారం ఖమ్మం వైరా రోడ్డు వేదిక కన్వెన్షన్ హాల్లో రచయిత కవి గాయకులు యశ్ పాల్ అధ్యక్షతన ఎమ్మెల్సీ ఓటు విలువ దాని ప్రాధాన్యత అనే అంశంపై సదస్సు జరిగినది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జీవి వెన్నెల మాట్లాడుతూ విద్యావంతులకు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. చదువురాని పామరులు ఓటును చక్కగా వినియోగించుకుంటారని విద్యావంతులే కొంత జాప్టన్ చేస్తూ పాల్గొటం లేదని ఆవేదన వెలిబుచ్చారు.

# కేంద్ర బడ్జెట్‌లో విస్మరణకు గురైన ప్రధాన రంగాలు



**కారేపల్లి, ఫిబ్రవరి 6, మహా:** కేంద్ర బడ్జెట్ లో ప్రధాన రంగాలైన వ్యవసాయ ఉపాధిహామీ, వైద్య, విద్య రంగాలను విస్మరణకు గురైనాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర విమర్శించారు. గురువారం కారేపల్లి మండలం చీమలపాడులో రాచర్ల శేఖరం 22వ వర్ధంతి సభ అజ్మీర శోభన్ అధ్యక్షతన జరిగింది. ఈసభలో నరేంద్ర మాట్లాడుతున్నిత్యం స్వదేశీ జపం చేసే బీజేపీ భీమా రంగంలో నూరుశాతం విదేశీ పెట్టుబడులరు తలుపులు బార్లతెరిచిందన్నారు. కేంద్ర బడ్జెట్ మోడి తన కార్పొరేట్ మిత్రుల కోసం ప్రవేశపెట్టింది తప్ప దేశ ప్రజల ప్రయోజనాల కోసం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో అర్హులను తగ్గించుకోవటానికి అంక్షలు పెడుతుందన్నారు. పథకాల ప్రారంభించటం వాయిదా వేయటం చేయటంతో ప్రజలలో తీవ్ర అసహనం పెరుగుతుందన్నారు. అసహనం ఆగ్రహంగా మారకముందే ప్రభుత్వం పథకాలను పూర్తిస్థాయిలో అర్హులకు అందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపి ప్రత్యామ్నాయ మార్గాలను కమ్యూనిస్టు పార్టీలు చూపుతున్నాయన్నారు. పాలకులు సక్రమ మార్గంలో నడవాలంటే ప్రజా పోరాటాలే శరణ్యమన్నారు. రాచర్ల శేఖరం వంటి ఎందరో అమరులు పేదల సమస్యలపై పోరాడి అసువులు బాసారన్నారు. వారి స్ఫూర్తితో బలమైన ప్రజాపోరాటాలు నిర్మిద్దామన్నారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వల్లేబోయిన కొండలరావు, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్, నాయకులు మన్నెం బ్రహ్మయ్య, ఎరిపోతు భద్రయ్య, భారతలక్ష్మి, సురభి నరేష్, మాలోత్ హనుమ, రాచర్ల రాంబాబు, మాలోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**ఖమ్మం రూరల్, మహా:** పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్ మం డలం ఆరెంపుల గ్రామానికి చెందిన మం డల కో ఆప్షన్ మెంబర్ షేక్.దావూద్, మండల బి.ఆర్.ఎస్ నాయకులు పప్పుల. రమణ మరియు పలు బి.ఆర్.ఎస్ కుటుంబాలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ ఆద్వర్యంలో హైదరాబాద్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెంపుల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్య కర్తలు షేక్ మాలి, పఠాన్ మాల్సుర్,షేక్ కరీం, షేక్ యాకుబ్ పాషా, హైమత్ షేక్, పప్పుల ఫణి కుమార్, మధు,షేక్ దాదా సాహెబ్, షేక్ అజహర్, షేక్ మౌలాలి,షేక్ సుభాని తదితర కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

# పి.డి. యస్.యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వంగూరి వెంకటేష్



**కూసుమంచి, ఫిబ్రవరి6 మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో జరిగిన ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి ఎస్ యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వంగూరి వెంకటేష్ ను ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపటి పృథ్వి, ప్రధాన కార్యదర్శులుఅనిల్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పి. డి. యస్. యూ తెలంగాణ నూతన రాష్ట్ర సహా య కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం అహర్నిశలు విద్యార్థులతో మమేకమై ఉద్యమాలు నిర్మిస్తామనన్నారు. ఖమ్మం జిల్లా కు యూనివర్సిటీ సాధన తో పాటు దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ యూనివర్సిటీ ల అభివృద్ధి, యూనివర్సిటీ ల సమస్యల పరిష్కారం, కోసం విద్యార్థి, మరియు ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధి కోసం ప్రగతిశీల శక్తులను ఐక్యం చేస్తూ పోరాటం ముందుకు తీసుకు పోతాంఅన్నారు. పాలకవర్గాలు అవలంబిస్తున్న విద్యార్థి, యువజన ప్రజా వ్యతిరేక విధానాలపై విద్యార్థులను సంఘటితం చేయడంలో ఉద్యమాల నిర్మించడం లో కీలక పాత్ర పోషించే విధంగా కృషి చేస్తాన్నారు. పిడిఎస్యు యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పిడిఎస్యు యూ సంఘ రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేస్తూ పెరుగుతున్న మతోన్మాదంపై ఫాసిస్టు దొరలపై ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు పాలకవర్గాల అవలంభించే విద్యార్థి వ్యతిరేక విధానాలపై పి డి ఎస్ యు,వామపక్ష విద్యార్థి సంఘాలు ఐక్య పోరాటాలు నిర్మిస్తాం అన్నారు.

### ఉపకరణాలు అందించుట కోసం
# ఎంపిక శిబిరాలు నిర్వహణ
**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, ఫిబ్రవరి -06:మహా:** జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుటకు ప్రత్యేక ఎంపిక శిబిరాలను ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం తెలిపారు. ఫిబ్రవరి 10న ఖమ్మం ఎన్.ఎస్.పి. క్యాంప్ రోడ్డులోని రోటరీ క్లబ్ లో, ఫిబ్రవరి 11న సత్తుపల్లి లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఫిబ్రవరి 12న మధిర రైతు వేదికలో, ఫిబ్రవరి 13న వైరా రైతు వేదికలో, ఫిబ్రవరి 14న పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం గురువైగూడెం రోడ్డు కూసుమంచి రైతు వేదికలో ప్రత్యేక ఎంపిక శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ఎంపిక శిబిరాలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతాయని అన్నారు. వయోవృద్ధులకు చేతి కర్రలు, వాకర్స్, వినికిడి యంత్రాలు, అలాగే శారీరక దివ్యాంగులకు అవసరమగు చార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, కాలిపర్, కృత్రిమ అవయవాలు అలింకో సంస్థ నిపుణుల సహకారంతో అర్హులకు అందజేయడం కోసం ఎంపిక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### కలెక్టర్ ఆదేశాల మేరకు లెప్రసీ కాలనీలో...
# తాత్కాలిక రేషన్ షాప్ ఏర్పాటు

**ఖమ్మం రూరల్ ,ఫిబ్రవరి 6, మహా:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల లెప్రసీ కాలనీలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు అధికారులు తాత్కాలిక రేషన్ షాపును గురువారం ఏర్పాటు చేశారు. జనవరి 8న కలెక్టర్ అధికార యంత్రాంగం తో కలిసి వచ్చి కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా వారు రేషన్ షాప్ కావాలని కోరడంతో ఎట్టకేలకు ఏర్పాటయింది. దీనిని మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, తహసిల్దార్ బి రాంప్రసాద్, ఎంపీడీవో కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీదేవి , సిపిఐ నాయకులు దండి రంగారావు, డీలర్ వెంకన్న, కాలనీ పెద్దలు పాస్టర్ మదర్, నాగెల్లి కొమ్మాలు, పోశయ్య, సభ్యులు పానమాకుల కృపాకర్, దాసరి ఇమ్మానియేలు, బాదం మల్లేష్, ఎస్.కె కాశీం, దైద జేమ్స్, ప్రభు కుమార్ పాల్గొన్నారు.



08
FOLLOW: @ANNTELUGU
7-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# యాదవుల ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం

## పాలేరు నియోజకవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



**కూసుమంచి, ఫిబ్రవరి 6, మహా:** యాదవులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని, కావాలని తమ వ్యక్తిగత స్వార్థం కోసం యాదవులను వాడుకోవద్దని, మనమంతా ఐక్యంగా ఉంటేనే రాజకీయాలు మన దగ్గరకు వస్తాయని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ముఖ్య అతిథులు అఖిల భారత యాదవ మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులుయాదవ్.టీపీసీసీ మెంబర్లు నాగ సీతారాములు, యాదవ్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ డా: వాకదాని పుల్లారావు, లింగమంతుల పెద్దగట్టు జాతర అధ్యక్షులు పోలేపల్లి నరసయ్య పేర్కొన్నారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కూసుమంచిలో పాలేరు నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. వందలాదిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ నీడన ఉత్తర భారత దేశంలో యాదవులు ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, ఎంపీలుగా పనిచేశారని, ప్రస్తుతం దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారని, యాదవ మహాసభ చేపట్టిన కార్యక్రమం ద్వారానే 1992 – 93 లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల సంఘాలు ఏర్పడ్డాయని, 2006లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఫెడరేషన్ ఏర్పాటయిందని, గత ప్రభుత్వం గొర్రెలకు డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇవ్వకుండా మోసం చేసిందని, అవినీతి అధికారులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వమే మోసం చేయించిందని ఆరోపించారు. అప్పుడు అడగలేని కొందరు పెద్దలు తమ వ్యక్తిగత స్వలాభం కోసం యాదవులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, అవి మానుకోవాల్సిందిగా హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కడ యాదవులు పోటీ చేసినా, ఐక్యంగా ఇతర బీసీ వర్గాలను కలుపుకొని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గొర్రెల పెంపకం దారుల యాదవుల సమస్యలపై అనేకసార్లు మంత్రులకు విన్నవించడం జరిగిందని, భవిష్యత్తులో భారీ కార్యక్రమం చేపట్టి మన డిమాండ్లను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా వక్తలు పిలుపునిచ్చారు. ఎన్సీడీసీ స్కీమును పునరుద్ధరించాలని, ఎన్ఎల్ఎం స్కీం లో బ్యాంకు గ్యారంటీ లేకుండా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని, మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ పార్టీ యాదవులకు నిధులు మంజూరు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సముచితమైన ప్రాధాన్యత నివ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం అఖిల భారత యాదవ మహాసభ కూసుమంచి మండల అధ్యక్షులు, కార్యదర్శులుగా భారీ నాగేశ్వరరావు, కాకర్ల రాము, నేలకొండపల్లి మండలం మల్లెబోయిన శ్రీనివాస్ , మన్నె కృష్ణ, ఖమ్మం రూరల్ మండలం నడికొప్పుల గోపరాజును నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిలి సతీష, డిసిసిబి డైరెక్టర్ నూకల సైదులు యాదవ్, జిల్లా మహిళా కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి గొర్రెల సంఘం అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య యాదవ్, మొ రిమేకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు భారీ సురేష్. పుట్ట ఉపేందర్. సత్తి వెంకన్న.చంద్రకాని రమణ,లిక్కి కృష్ణారావు యాదవ్, మారుతి ఎట్టయ్య, శీలం రవి, చెన్ను వెంకటరమణ జక్కుల యాదగిరి వేల్పుల సుశీల దాసరి వెంకన్న మన్నె కృష్ణయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు

# బిటి రోడ్ల మంజూరు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**కారేపల్లి, ఫిబ్రవరి 6, మహా:** మండలంలో భాగ్యనగర్.గేట్ రెల్కాయల పల్లి .జైత్రం తండా . బజ్జ తండా .గ్రామపంచాయతీలో సుమారు 8 కోట్ల రూపాయలు మంజూరు చేయించినందుకు గౌరవ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం నుండి వివిధ గ్రామాలకు మరిన్ని బీటీ రోడ్లు మంజూరు అవుతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు. తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరరావు, తొగర్ శ్రీను,మద్దిబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# యువ యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా చెన్ను వెంకటరమణ



**కూసుమంచి, ఫిబ్రవరి 6, మహా:** యువ యాదవ మహాసభ కూసుమంచి మండల యూత్ అధ్యక్షుడిగా చెన్ను వెంకటరమణ నియమితులయ్యారు.ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన పాలేరు నియోజకవర్గ స్థాయి యాదవ మహాసభ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ వెంకటరమణకి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ మండలంలో తన పై నమ్మకంతో యూత్ అధ్యక్షుడిగా నియమించిన మల్లిబాబు యాదవ్ కి,యాదవ మహాసభ నాయకులకి కృతజ్ఞతలు తెలియజేశారు.మండలంలోని యాదవులు అందరినీ ఒకే తాటిపైకి తీసుకొని వచ్చి యాదవ మహాసభను బలోపేతం చేయడానికి శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు.యాదవుల సమస్యలను పరిష్కారం కోసం,ఐక్యత కోసం అధ్యక్షుల ఆదేశాల ప్రకారం నడుచుకుంటానని వెంకటరమణ సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనరసయ్య యాదవ్,జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్,మహిళ కార్యదర్శి విజయలక్ష్మి,నేలకొండపల్లి ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు యాదవ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బయ్యా వినయ్ కుమార్, శివాలయం కమిటీ డైరెక్టర్ చెన్ను రవి,చెన్ను యాదగిరి,పల్లెబోయిన శ్రీనివాస్,బారి నాగేశ్వరావు,బాలిన శ్రీశైలం,లోడిగ వెంకటరమణ,బారి సురేష్,గడ్డం నరేష్,శీలం రవి,బుర్ర వీరభద్రం,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆదివాసి కుటుంబంపై అక్రమ కేసులు పెట్టడం సరికాదు



**కామేపల్లి ఫిబ్రవరి 6 (మహా )** ఎక్స్చేంజ్ శాఖ కామేపల్లి కారేపల్లి ఇన్స్పెక్టర్ అమాయక ఆదివాసి కుటుంబంపై అక్రమంగా దాడి పాల్పడ్డారని కేసు పెట్టడం సరైన పద్ధతి కాదని తుడుం దెబ్బ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తి రాంప్రసాద్ అన్నారు గురువారం కామేపల్లి మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నది ఎక్స్చేంజ్ శాఖ వాటికి అనుమతులు ఎవరు ఇచ్చారు అనేది ఒకసారి ఆ శాఖ ప్రశ్నించుకోవాలని కోరారు అయిదవ షెడ్యూల్ భూభాగంలో ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గృహంలోకి చొరబడి ఆదివాసి కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడి ఆ ఇంట్లో ఉన్నటువంటి కూరగాయలు కూసుకునే కత్తిని దొంగలించి అర్ధరాత్రి కామేపల్లి పోలీస్ స్టేషన్లో ఆ కుటుంబ సభ్యులపై ఆ ఇంట్లో ఉన్న విద్యార్థులపై కేసు నమోదు చేయడం సరైన విధానం కాదని తెలిపారు తక్షణమే ఆ శాఖ కేసును విరమించుకోకపోతే తుడుం దెబ్బ ఆ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు అధికార యంత్రాంగం నిద్రపోతూ రెండు మండలాల్లో వైన్స్ యాజమాన్యాల వద్ద నెలసరి పద్దులు రాబడుతూ సామాన్య పేద ప్రజలు బయట నుంచి సరుకు తెచ్చారని దాడులకు పాల్పడుతూ వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ గత కొంత కాలం ఇలా అప్రవర్తనతో ఆ శాఖ కొనసాగుతుందని అందుకు ప్రజలు పోరాటం ద్వారానే అవకతవకలు నిర్మూలించగలుగుతుందని కోరారు ఇప్పటికైనా ఆ కుటుంబంపై పెట్టిన కేసులు పిరమించుకోకపోతే ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంబంధిత శాఖలకు ఎక్సైజ్ శాఖ అధికారులపై ఫిర్యాదు చేసి చట్టబద్ధమైనటువంటి హక్కుల కోసం పోరాడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఈసం భాస్కర్ పట్టణ నాగేశ్వరరావు ఈసాల వెంకన్న మోకాళ్ళ రమేష్ పాల్గొన్నారు